# అట్టపెట్టెల తయారీ పరిశ్రమ ఆందోళన

ICCMA
INDIAN CORRUGATED CASE MANUFACTURERS ASSOCIATION

ముంబయి: వివిధ రకాల వస్తు ఉత్పత్తుల ప్యాకింగ్‌కు వినియోగించే అట్టపెట్టెల తయారీకి అవసరమైన క్రాఫ్ట్ పేపర్ ధరలను పెంచడంపై పరిశ్రమ పెద్దలు ఆందోళన చేశారు. వృథా పేపర్ ధర గడచిన రెండు నెలల వ్యవధిలోనే టన్నుకు రూ. 4,500 నుంచిగ రూ. 5 వేల వరకూ పెరిగిందని వ్యాఖ్యానించిన ఇండియన్ కొరుగేటెడ్ కేస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఐసీసీఎంఏ) అధ్యక్షుడు సందీప్ వాధ్వా, వెంటనే కేంద్రం కల్పించుకుని, ధరలను తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. చైనా నుంచి వృథా పేపర్ దిగుమతులు నిలిచిపోవడంతోనే సమస్య ఏర్పడిందని, ఇదే సమయంలో కరోనా, లాక్‌డౌన్ కూడా పరిశ్రమను కుదేలు చేసిందని అన్నారు.